పల్లవి రేపు ఉదయమే వచ్చేయండి" అం...ూ కమలాకర్‌తో మాట్లాడుతున్నాడు నరసింహం.

నరసింహం దంపతులు బయలుదే... ముందు చాలా పొడిపొడిగా మాట్లాడారు శేషయ్య దం...తులు. గృహప్రవేశం తరువాత తమ ఇంటికి రమ్మని కానీ కొద్దిరోజులుండమని కానీ అనలేదు.

మరోరోజు ఉదయం పదకొండు గం...లకు శేషయ్యగారింట్లో...

అప్పుడే భోజనం ముగించి కూర్...న్నారు శేషయ్య దంపతులు. తను కూడా భోజనం ముగించి హాల్లోకి వచ్చింది పల్లవి.

"మా...య్యగారూ! ఈరోజు మీ అబ్బాయి ఆఫీసు నుండి త్వ...గా వస్తారట. చిన్న మావయ్యగారి కొడుకు గృహప్రవేశానికి ...ెళ్లాలి కదా! గిఫ్ట్ ఏం కొందాం? నేను షాపింగ్ చేసుకొని ...స్తాను" అంది పల్లవి డబ్బు పర్సులో పెట్టుకుంటూ-...ామగారు గిఫ్ట్ భారీగా వుండాలంటారేమో అనుకుంటూ.

"అ... ఏం ఇస్తాములేమ్మా. ఏదైనా ఒక యాభై రూపాయల్లో కొను చాలు" అన్నారు తులసమ్మగారు అసహనంగా.

"వాళ్ళకది చాలులేమ్మా" అన్నారు శేషయ్యగారు వ్యంగ్యంగా.

జరిగిందేమీ తెలియని పల్లవి ఈ మారిన విలువలకు ఆశ్చర్యపోయింది.

**-బొణిగిరి వసుంధర**

(హైదరాబాద్)

# కాలం తెచ్చిన మార్పు

పరంధామయ్యగారి ఏకైక క...మార్తె సునీత. కొడుకు సునీల్. ఒక్కతే కూతురు. ఆస్...ిస్తులకు కొదవ లేకపోవటంతో ఎంతో గారాబంగా పెం...ంది. ఆ ఇంట్లో చిన్నప్పటినుంచి సునీత మాటకు తిరు...లేదు. పరంధామయ్యగారి భార్య సత్యవతమ్మ 'అ...ల్లని అదుపాజ్ఞలలో పెంచాలి. మీరు మరీ చనువిచ్చి ...న్ని చెడగొడుతున్నారన్నా' పరంధామయ్య...రు విన్పించుకునేవారు కాదు. మాటక...ంతే అనేది కాని సత్యవతమ్మ కూడా కూ...ర్ని మురిపెంగానే పెంచింది. సునీత అన్న ...నీలకి కూడా చెల్లెలంటే ప్రాణం.

పరంధామయ్యగారి బంధువర్...లో, పరిచయస్తులలో సునీతను మించిన ...ందగత్తె లేకపోవటంతో ఆమెను ప్రత్యే...ంగా చూసేవాళ్లు. ఈ బంగారు బొమ్మ కోస...ం ఏ రాజకుమారుడు వస్తాడో అనేవాళ్లు.

సునీత తన పిన్ని కూతురు పెళ్లికి ...హైదరాబాద్ వెళ్లింది. పెళ్లిలో తెల్లగా, ...గా వుండే సునీత గంధం రంగు పట్టు...లో వయసు తెచ్చిన ఆకర్షణతో 'మె...పోయింది.

సునీతకు ఆమె పిన్ని కొడుకు మో...న్ని తన ఫ్రెండ్‌గా పరిచయం చేశాడు. మో...హన్ సునీత అందానికి ఆకర్షితుడైనాడు. ...సలే అందగత్తెయిన సునీత పెళ్లిపందిట్లో ...లా కీగా తిరుగుతూ మెరుపులా అతని ...ళ్లకు కనిపించింది.

మోహన్ ఒక కాలేజీలో లెక్చరర్... పనిచేస్తున్నాడు. పెద్ద కట్నంతో చాలా సంబంధాలు ...స్తున్నాయి. గవర్నమెంటు ఉద్యోగం. ఆస్తి, అందం వున్న ...మోహన్ చుట్టూ అమ్మాయిలు తిరుగుతున్నారు. కాని ...తను పెళ్లంటూ చేసుకుంటే సునీతనే చేసుకోవాలను...న్నాడు. సునీత సంగతి తన తల్లిదండ్రులకు చెప్పాడు ...వాళ్లు మధ్యవర్తి ద్వారా పరంధామయ్యగారికి కబురు ...శారు. విషయం విన్న సునీత మోహన్‌ని చేసుకోవటా...కి ఇష్టపడలేదు. ఆమె తన అందానికి, ఆస్తికి మో...హన్ తగినవాడు కాదంది. ఎప్పటిలానే తండ్రి ఆమె ...మాటకు ఎదురు చెప్పలేదు.

డిగ్రీ అయ్యాక సునీత ఎమ్.ఏ... చేరింది. తండ్రి తెచ్చిన ...సంబంధాలు, తన అందాన్ని మెచ్చి వచ్చిన సంబంధా...లు ఏమీ ఆమెకు ఆనలేదు. సునీతకు పాతికేళ్లు దా...ాయి. సునీత పెళ్లి చెయ్యలేకపోతున్నానన్న దిగులుతో పరంధామయ్యగారు కాలం చేశారు.

సునీ...్ సునీతకు పెళ్లి చెయ్యాలని శతవిధాల ప్రయత్నా...ం చేసి ఆమెను ఒప్పించలేక విసిగిపోయాడు. చాలాకా...ం వరకు చెల్లి పెళ్లయ్యాక తన పెళ్లి చేసుకోవాలని వేచి ...ూశాడు. కాని అతనికి నచ్చిన అమ్మాయి తరపడటం...తో చెల్లెలి పెళ్లి కాకుండానే తన పెళ్లి చేసుకున్నాడు. నె...మ్మదిగా అతను సునీతను గురించి పట్టించుకోవటం మ...నేశాడు.



ఇప్ప...టికీ సునీత తనకు తగిన వరుడ్ని ఎన్నుకోలేకపోయింది. ...ప్రతి సంబంధానికి ఏదో ఒక వంక పెట్టేది. తన కోసం ఆ...కాశం నుంచి రాజకుమారుడు దిగివస్తాడనుకునేది. తల్లి సరస్వతమ్మ చేసిన ప్రయత్నాలూ ఫలించలేదు. సునీత ...తోటివాళ్లందరికి పెళ్లిళ్లు అయిపోయాయి. సునీత ...మాత్రం ఇంకా కన్యగానే మిగిలిపోయింది. టైంపాస్ కో...ం ఒక కాన్వెంట్‌లో టీచరుగా చేరింది. అక్కడ తన స్నే...తుల పిల్లలకు పాఠాలు చెప్పవలసి వచ్చింది.

చూ...స్తుండగానే సునీతకు ముప్పయ్యేళ్లు దాటాయి. ఆమెలో ...అందం, వయసుతో వచ్చిన ఆకర్షణ తగ్గాయి. మనిషి ...లావయింది. అక్కడక్కడ తెల్లజుట్టు రావటం మొదల...యింది. పెళ్లి సంబంధాలు కూడా ఇదివరకటిలా రావటం లేదు. ఒకటి అరా వచ్చినా అవి ఏమాత్రం తలాతోకా లేనివి.

తన తోటివాళ్లందరూ పెళ్లిళ్లు చేసుకుని పిల్లాపాపలతో సుఖంగా వుంటుంటే తానేం కోల్పోయిందో సునీతకు అర్థమవసాగింది.

కాని విచిత్రంగా ఒకప్పుడు సునీత అందాన్ని పొగిడినవాళ్లు ఇప్పుడు సునీతను చూసి జాలిపడుతున్నారు. ఒకసారి సునీత వాళ్ల వదిన తన చెల్లెలుతో "వచ్చిన సంబంధాలన్నింటికి వంకలు పెడుతున్నావు. నువ్వు సునీతలా ఎప్పటికీ పెళ్లి కాకుండా వుండిపోతావు. నీ యవ్వనమంతా అడవికాచిన వెన్నెల చేసుకోకు" అని హెచ్చరిస్తుండటం అనుకోకుండా ఆమె చెవిన పడ్డాయి. ఆరోజు సునీత జీవితంలో అప్పటివరకూ ఎప్పుడూ పడని బాధ పడింది.

పెళ్లికి తన ఆమోదం తెలపాలని నిశ్చయించుకుంది. కాని మగ పెళ్లివాళ్లకు ఈసారి సునీత నచ్చటం లేదు. పెళ్లి కూతురు లావుగా వుందని, మరీ ముదురుగా కన్పిస్తుందని, అంత వయసమ్మాయి తమకు అక్కర్లేదని చెప్పసాగారు.

ఇప్పటికి సునీత అందం, వయసు క్షణికాలని తెలుసుకుంది. జీవితంలో తనకీ తోడు, పిల్లలు కావాలని పరితపించసాగింది.

ఇహ సునీత తన పెళ్లి ప్రయత్నాలు తానే మొదలుపెట్టుకుంది. పత్రికలలో వస్తున్న వివాహ ప్రకటనలు గమనించసాగింది.

'భార్యపోయి ఒక కూతురు వున్న కాలేజీ లెక్చరర్‌కి రెండవ వివాహమునకై తగిన వధువు కావలెను' అన్న వివాహ ప్రకటనకు స్పందించి తన వివరాలు పంపింది. వాళ్ల దగ్గరనుంచి ఏం సమాధానం వస్తుందోనని ఎదురుచూడసాగింది.

వేంకటేశ్వరస్వామి గుడికి సాయంత్రం ఆరింటికి రమ్మని పెళ్లికొడుకు నుంచి కబురు వచ్చింది. సునీత తన తల్లిని తీసుకుని గుడికి వెళ్లి తన పెళ్లి కుదిరేట్టు చేయమని దేవుడికి దణ్ణం పెట్టుకొని, గుడి మండపంలో కూర్చుని పెళ్లివాళ్ల కోసం ఎదురు చూడసాగింది.

ఆరవుతుండగా ఎనిమిదేళ్ల పాపతో కలిసి వస్తున్న మోహన్ ఆమెకు కన్పించాడు. ఇద్దరూ ఒకరినొకరు గుర్తుపట్టారు. ఈసారి మోహన్ తనను ఎక్కడ కాదంటాడోనని ఆమె భయపడింది.

**-ఎన్.పద్మామస్రాన్**

(విశాఖపట్నం)